ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 27, జూన్ 2023

## బాపునగర్‌లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** అంబర్ పేట డివిజన్ బాపునగర్‌లో ఇయ్యాల కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. లో ప్రెషర్‌తో మంచినీటి సరఫరా సమస్య ఉందని స్థానికులు తెలపగా.. వెంటనే సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన్నామని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజ్ సమస్యని పరిష్కరించి డివిజన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయి, బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్, సంతోష్‌చారి, జలమండలి అధికారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



బాపునగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డది.. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు ఫైర్.. 2



ఈటలను చంపేందుకు కుట్ర..

ఈటల జమున సంచలన కామెంట్స్ 2



తెలుగు రాష్ట్రాల్లో మస్తు పిరమైన కూరగాయల రేట్లు.. 2



మహారాష్ట్రం సర్కోలి బహిరంగ సభలో మాట్లాడుతున్న గులాబీ దళపతి కేసీఆర్







పండరీపూర్ విఠల్ రుక్మిణీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేసీఆర్, రుక్మిణీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# మరాఠా గడ్డపై గులాబీ దళపతి

## రెండో రోజూ బిజీబిజీ..

- పండరీపూర్ విఠల్ రుక్మిణీ ఆలయంలో ప్రత్యేక పూజలు
- సర్కోలి బహిరంగ సభలో సీఎం పవర్ఫుల్ స్పీచ్
- మా యుద్ధంలో న్యాయం ఉంది..

**తప్పక గెలుస్తామని కేసీఆర్ ధీమా**

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, జూన్ 27:** మరాఠా గడ్డపై సీఎం కేసీఆర్ రెండో రోజు బిజీ బిజీగా గడుపుతున్నారు. పలు ఆలయాలను దర్శించి పూజలు చేసిన సీఎం పలువురు అక్కడి నేతలతో భేటీ అయ్యారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన గళం వినిపించారు.మహారాష్ట్ర పండరీపూర్‌లో రుక్మిణీ సమేత విఠలేశ్వరుడి ఆలయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్కోలి గ్రామంలో జరిగే బహిరంగ సభకు చేరుకున్నారు. ఈ సభలో కేసీఆర్ సమక్షంలో పలువురు మహారాష్ట్ర నేతలు చేరారు. ఆ తర్వాత మధ్యాహ్నం తుల్జాపూర్ భవానీ అమ్మవారి దర్శించుకున్నారు. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిపోయిందని.. 75 ఏళ్ల తర్వాత భారత్ అభివృద్ధి ఎలా ఉందో ఆలోచించాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే భారత్ సరికొత్త పంథాలో నడవాల్సి ఉందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని సర్కోలిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో ఆయన పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అతి తక్కువ కాలంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు కింద ఏటా రూ.10 వేల పెట్టుబడి సాయం, అన్నదాతలు మరణిస్తే రూ.5 లక్షల బీమా ప్రభుత్వమే అందిస్తోందని వివరించారు. తెలంగాణలో అభివృద్ధి సాధ్యమైనప్పుడు.. మహారాష్ట్రలో ఎందుకు కాదని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే మహారాష్ట్రలో కేసీఆర్‌కు ఏం పని అని ఫడణవీస్ విమర్శిస్తున్నారని.. తాను భారతదేశ వాసినని, ఎక్కడికైనా వెళ్లి పని చేయగలనని తెలిపారు. మహారాష్ట్రలో తెలంగాణ అజెండా అమలు చేస్తే.. తాను వెనక్కి వెళ్తానని స్పష్టం చేశారు.

డిజిటల్ ఇండియా.. మేకిన్ ఇండియా అని కొందరు గొప్పలు చెబుతున్నారని కేసీఆర్ విమర్శించారు. కానీ చాలాచోట్ల చైనా బజార్లు దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. భారత్ బజార్లు ఎక్కడికి పోయాయని నిలదీశారు. ఈ క్రమంలోనే తాను రైతు బిడ్డను అయినందునే వారి బాధలు తెలుసన్న ఆయన.. తెలంగాణలో ధరణి పోర్టల్ ద్వారా భూమి మార్పిడి హక్కులు రైతులకే ఇచ్చామన్నారు. రైతులు స్వతహాగా మార్చుకుంటేనే భూములు మారతాయని.. సీఎంతో పాటు నాయకులు, అధికారులెవరూ భూములను మార్చలేరన్నారు. తాము చేస్తున్న యుద్ధంలో న్యాయం ఉన్నందున కచ్చితంగా గెలుస్తామని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

పండరీపూర్ విఠల్ రుక్మిణీ ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు ప్రత్యేక పూజలు

సీఎం కేసీఆర్‌తో పాటు మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. షోలాపూర్‌లో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయ కత్వంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిం చారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ వెంట బీఆర్ఎస్ నాయకులు పులిజాలగెల్వయ్య, మధుసూదన్, దిలీప్, మోరశ్రీరాములు ముదిరాజ్, ఎర్రబోలు నరసింహ్మా రెడ్డి తదితరులు ఉన్నారు.



సోలాపూర్‌లో అఖిల భారత వంజరి సంఘం నాయకులతో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్ , ముఠాగోపాల్ భేటీ



పలు పార్టీల నేతలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్ , ముఠాగోపాల్ తదితరులు



రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

# రేణుక ఎల్లమ్మ తల్లికి

## కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ పూజలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** గోల్నాక డివిజన్ ఛాధర్ ఘాట్ రేణుక ఎల్లమ్మ తల్లి లగ్గం ఇయ్యాల అంగరంగ వైభంవంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అమ్మోరి దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అరెల్లి అంజయ్య, అరెల్లి మురళి, సురేందర్, లింగమయ్య, పి. ప్రవీణ్ కుమార్, గణేష్, శివరాజు, నరేందర్ తదితరులు ఉన్నారు.

# అర్హులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**కేవీపీఎస్ నగర నేత ఎం.మహేందర్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** అంబర్ పేట్ నియోజకవర్గ ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని కేవీపీఎస్ నగర నేత ఎం. మహేందర్ డిమాండ్ చేశారు. ఇయ్యా ల మంగళవారం మూసారాంబాగ్ మూసీ పరివాహక ప్రాంతం నూతనంగా వంద ఫీట్ల రోడ్డు వేస్తున్న ప్రాంతంలో సుమారు 50 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజాసంఘాల ఐక్య వేదిక పోరాటం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్ మాట్లాడుతూ.. అంబర్ పేట్ నియోజకవర్గం లో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నా పేదలకు మాత్రం జానెడు జాగా ఇవ్వడం లేదని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ అంబర్ పేట జోన్ కన్వీనర్ జి.రాములు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి. సుబ్బారావు, ఆవాజ్ జోన్ నాయకులు జబ్బార్, రయిస్, గిరిజన సంఘం నగర కార్యదర్శి రఘునాయక్, డీవైఎఫ్ఐ జోన్ కన్వీనర్ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నగర నాయకులు జనార్ధన్, మహిళా సంఘం నాయకులు రజిత, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నగర నేత ఎం.మహేందర్

# అంబర్‌పేటలో 'మేరా బూత్ ..సబ్సే మజ్బూత్' కార్యక్రమం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** మధ్యప్రదేశ్ భోపాల్ లో ఇయ్యాల ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన 'మేరా బూత్ సబ్సే.. మజ్బూత్' కార్యక్రమాన్ని అంబర్ పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాగ భూషణం చారి ఆధ్వర్యంలో అంబర్ పేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు హాజరు కాగా... బీజేపీ నాయకులు కృష్ణ గౌడ్, భిక్షపతి, బ్రహ్మాచారి, నవీన్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, తిరుపతి గుప్త, రత్నప్రభ, అండాలు, రేఖా యాదవ్, శివ శంకర్ రెడ్డి, జగన్ యాదవ్, లక్ష్మణ్ , డి. కృష్ణ, వెంకటాచారి, కిషన్ తదితరులు ప్రధాని ప్రసంగం వీక్షించిన వారిలో ఉన్నారు.



అంబర్‌పేటలో ప్రధాని ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నేతలు



బాగ్ అంబర్‌పేట భరత్ నగర్‌లో మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఏడెల్లి అజయ్ కుమార్

**బాగ్ అంబర్‌పేటలో..**

బాగ్ అంబర్ పేట భరత్ నగర్ పోలింగ్ బూత్ 41 ప్రధాని మోదీ ప్రసంగాన్ని బీజేపీ అధికార ప్రతినిధి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా & బిజెపి వెంగళరావు నగర్ డివిజన్ ఇంచార్జ్ ఏడెల్లి అజయ్ కుమార్ వీక్షించారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## కాకతీయ టెక్స్‌టైల్స్ పార్క్‌ని సీఎం కేసీఆర్ త్వరలోనే ప్రారంభిస్తారు: మంత్రి కేటీఆర్





**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**
కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో పనులు శరవేగంగా సాగుతున్నాయి. సుమారు 13వందల 50 ఎకరాల విస్తీర్ణంలో దేశంలోనే అతి పెద్ద టెక్స్‌టైల్ పార్క్‌గా రూపుదిద్దుకుంటోంది. టెక్స్‌టైల్ పార్క్‌లోని కీటెక్స్ గార్మెంట్స్ సంస్థ పనులు వేగవంతమయ్యాయి. పార్క్‌కు చెందిన కొన్ని ఫోటోలను మంత్రి కేటీఆర్ ఇవాళ తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు. రాబోయే కొన్ని నెలల్లోనే కీటెక్స్ యూనిట్లను తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని వెల్లడించారు.



### కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డది..
## బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు ఫైర్..



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 27:**
తెలంగాణలో ఎన్నికల కార్యాచరణను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. పార్టీ సీనియర్ నేతలకు కొన్ని సూచనలు చేశారు. కర్నాటకలో అవలంభించిన వ్యూహాలనే ఇక్కడ అమలు చేసి విజయం సాధిస్తామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నేతలు మాట్లాడారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని ఆ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు చూస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు డబ్బు వృథా అవుతోందన్నారు. ప్రజల సొమ్మంతా ఒక పార్టీ ప్రచార ఖర్చులకే పోతోందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ప్రజలు ఆశించిన మార్పురాలేదన్నారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం లూటీ చేస్తోందన్నారు. గడపగడపకు వెళ్తాం, కేసీఆర్ కుటుంబ దోపిడీని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అనంతరం మీడియాతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఏం చేయానుందో త్వరలోనే చెప్తామన్నారు. కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపై ఈ రోజు సమావేశంలో చర్చించించినట్లుగా మీడియాకు తెలిపారు.కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపై చర్చించాం. నేతల అభిప్రాయాలను అధిష్ఠానం స్వీకరించి, మాకు కొన్నీన సూచనలు చేసిందన్నారు. భేటీకి రేవంత్ రెడ్డి జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, షబ్బీర్ అలీ, సంపత్‌తోపాటు పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు.

### బీసీలు అంటే బీఆర్ఎస్ నేతలకు
## అంత చులకనా..?

**- ఈటల రాజేందర్**



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**
హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన హత్యకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అందుకోసం 20కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు ఈటల. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంపైనా తనదైన శైలిలో చెప్పారు.. అణగారిన ప్రజలను కౌశిక్ రెడ్డి చులకనగా చూస్తున్నారు. అణగారిన ప్రజలను బూతులు తిడుతూ కొడుతున్నారు. హుజురాబాద్ క్యాంప్ ఆఫీస్ ముఖ్యమంత్రి జాగీరా..? ప్రగతిభవన్ నీ జాగీరా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. గత మూడు ఏళ్లలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ లేదంటే బీజేపీ గెలిచిందన్నారు ఈటల రాజేందర్. కాంగ్రెస్ ఏ ఎన్నికల్లో గెలవలేదన్నారు. తెలంగాణలో బీజేపీ గెలుస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదన్నారు. పదవుల కంటే విలువలు ముఖ్యమన్నారు ఈటల రాజేందర్. ధరణి వచ్చాక పేదల భూములు మాయమయ్యాయని.. దేవాలయాలు, వక్ఫ్ భూములు కేసీఆర్ ఖాతాల్లోకి వెళాయన్నారు ఈటల రాజేందర్. ధరణి భూస్వాములకు మేలు చేసింది. ధరణి వచ్చాక పేదల భూములు మాయమయ్యాయి. దేవాలయాలు, వక్ఫ్ భూములు కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయి. ధరణి భూస్వాములకు మేలు చేసింది. ఇతర నేతలతో ఫోటో దిగితే పథకాలు ఆపేస్తారని ప్రజలు భయపడుతున్నారు ఈటల రాజేందర్.బీసీలు, ఎస్సీలు అంటే బీఆర్ఎస్ నేతలకు చులకన భావం ఉంది. క్షమాపణలు చెప్పాల్సింది ఆయనకు కేసీఆర్ చెప్పాల డిమాండ్ చేశారు. కేసీఆర్ క్షేమాపణలు చెప్పేవరకు తమ ఉద్యమం కొనసాగుతుందన్నారు ఈటల రాజేందర్.




## ప్రజల ఆకలి తీర్చుతోన్న 'కేసీఆర్ బువ్వ కుండ'.. ఎక్కడంటే.?

**ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, జూన్ 27:**
పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతుంటాయి. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో 'అన్నపూర్ణ' పేరుతో భోజన పథకాన్ని నిర్వహిస్తోంది. నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్ల ద్వారా రూ. 5కే భోజనాలు అందిస్తూ పేద ప్రజల ఆకలి తీరుస్తోంది. అయితే ఇలాంటి పథకాన్నే నిజామాబాద్‌లోనూ చేపట్టారు. 'కేసీఆర్ బువ్వకుండ' పేరుతో సుమారు ఆరేళ్లుగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది.వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ బువ్వకుండ పేరుతో ఉచితంగా భోజనం అందిస్తున్నారు. రోగుల బాగోలు చూసుకోవడానికి ఆసుపత్రికి వచ్చే బంధువులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోంది. వారాలుగా ఆసుపత్రుల్లో ఉండే బంధువులు ఆకలితో అలమటించకుండా అన్నంపెట్టి కడుపు నింపుతోంది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత 2017లో ప్రారంభించారు.నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో కవిత తన సొంత ఖర్చుతో 'కేసీఆర్ బువ్వకుండ' పేరుతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత భోజనాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం 2ఏళ్ల తర్వాత బోధన్ గవర్నమెంట్ ఆసుపత్రిలోనూ ఈ కార్యక్రామాన్ని ప్రారంభించారు. రెండు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కలిపి మొత్తం రోజూ వెయ్యి మంది రోగులు, అనాథలతో పాటు యాచకుల ఆకలి తీరుతోంది. ఇక ఏడాది క్రితం నిజామాబాద్‌లోని రెండు గ్రంథాలయాలు, ప్రెస్ క్లబ్‌లోనూ కేసీఆర్ బువ్వకుండ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## ఈటలను చంపేందుకు కుట్ర..
### ఈటల జమున సంచలన కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**
ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున సీరియస్ కామెంట్స్ చేశారు. ఈటల రాజేందర్‌ను చంపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈటల హత్యకు రూ. 20 కోట్లు ఇచ్చి ఖర్చు చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నట్లుగా తమకు తెలిసిందని ఈటల జమున అన్నారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అండతో కౌశిక్ రెడ్డి రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఈటల రాజేందర్‌ను చంపేస్తామంటే తాము భయపడిపోమన్నారు. కౌశిక్ రెడ్డి మాటల వెనుక సీఎం కేసీఆర్ ఉన్నారని.. ఓటుతో ప్రజలు కేసీఆర్‌కు బుద్ధి చెప్తారని అన్నారు. హుజూరాబాద్ జనంపైకి కౌశిక్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఉసిగొల్పారని.. దీంతో కౌశిక్ హుజూరాబాద్‌లో అరాచకాలు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూలగొట్టించారని.. తమ కుటుంబంలో ఎవరికి హాని జరిగినా దానికి ముఖ్యమంత్రి కారణమని ఈటల జమున ఆరోపించారు.బీజేపీలో అసంతృప్తిగా ఉన్నారని అనడం తప్పుడు ప్రచారం అని..ఆయన పార్టీలో సంతృప్తిగా ఉన్నారని స్పష్టం చేశారు. పార్టీ మారను అంటూ ఇప్పటికే చాలా సార్లు స్పష్టం చేశారని గుర్తు చేశారు. అయితే, తాను మాత్రం ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం లేదని అన్నారు.

### తొందరపడి కాంగ్రెస్‌లో చేరకండి..
## వాళ్లంతా మళ్లీ వస్తారు: అరవింద్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:**
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ చేరుతున్న వారికి పలు సూచనలు చేశారు. తొందరపడి కాంగ్రెస్ లో చేరొద్దన్నాడు. కాంగ్రెస్‌లో చేరినవాళ్లంతా తిరిగి బీజేపీలోకే వస్తారని చెప్పారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో పర్యటించిన ఎంపీ అరవింద్..ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఖాయమని ఎంపీ అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఖమ్మంలో బీజేపీ ఎట్లా గెలవాలో తమ స్ట్రాటజీ తమకుందని చెప్పారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని..తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాల్సిందేనని చెప్పారు. బిడ్డను కాపాడటానికే కేసీఆర్ తాపత్రయమని ఎద్దేవా చేశారు. కుటుంబ పార్టీలకు ఓటేస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయని... పిల్లలు భవిష్యత్ కావాలంటే బీజేపీకి ఓటయ్యాలని మోడీ పిలుపునిచ్చినట్లు గుర్తు చేశారు.

### ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కూతురు తుల్జా భవానీ కేసులో ట్విస్ట్..
## వారిపై మాత్రమే కేసు నమోదు..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:**
ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూతురు తుల్జా భవానీపై కేసు నమోదు వ్యవహారంలో ట్విస్ట్ చోటు చేసుకుంది. తన భూమిలో ఫెన్సింగ్ కూల్చివేశారంటూ రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా.. మొదట భవానీ సహా ఆమె అనుచరుపై కేసు నమోదు చేసినట్లు ప్రచారం జరిగింది. కానీ, ఇప్పుడు భవానీపై కాకుండా ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై మాత్రమే కేసు నమోదు చేశారు పోలీసులు. భవానీతో వెళ్లిన వారిపై 447, 427 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో మాత్రమే భవానీ పేరు ఉందన్నారు చేర్యాల సీఐ. అయితే, రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే ఎమ్మెల్యే కూతురు భవానీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.కాగా... ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆయన కూతురు తుల్జాభవానీ మధ్య భూవివాదం కొనసాగుతోంది. చేర్యాలలో తన తండ్రి భూమి కబ్జా చేశారని తుల్జా భవానీ ఆరోపించిన విషయం తెలిసిందే. తనపేరుపై ఉన్న ఆ భూమిని మున్సిపాలిటికే ఇచ్చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు భవానీ. ఈ క్రమంలో 1,270 గజాల స్థలం చుట్టూ వేసిన ఫెన్సింగ్‌ని తన అనుచరులతో కలిసి కూల్చివేశారు భవానీ. అయితే, వివాదంలో ఉన్న భూమి ఫెన్సింగ్‌తోపాటు తన స్థలంలో వేసి ఫెన్సింగ్‌ను కూడా కూల్చివేశారంటూ పొరుగు ల్యాండ్ ఓనర్ రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీ, ఆమె అనుచరులపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశాడు రాజు. అయితే, ఈ ఘటనలో భవానీపై కాకుండా ఆమెతో వెళ్లిన వారిపైన మాత్రమే కేసులు పెట్టారు పోలీసులు. ఇప్పుడీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది.



## తెలుగు రాష్ట్రాల్లో మస్తు పిరమైన కూరగాయల రేట్లు..

### మోత మోగిస్తున్న టమాట..ఘాటెక్కిస్తోన్న మిర్చి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**
మార్కెట్లో కూరగాయల ధరలు కొండెక్కాయి. అవసరాలకు సరిపడా కూరగాయలు లేకపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే దాదాపు అన్ని రకాల ధరలు రెట్టింపయ్యాయి. ఇప్పటికే నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే.. పెరిగిన కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. మార్కెట్లో ఏ కూరగాయాలైన కిలో 60 నుంచి 120 వరకూ ఖర్చుచేసి కొనుగోలు చేయాల్సి వస్తోంది. 500 తీసుకెళ్తే ఐదారు రకాల కూరగాయలు కొనుగోలు చేయడం కష్టంగా మారింది. 10 రకాల కూరగాయలు కొనాలంటే కనీసంగా వెయ్యి రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. అంత ఖర్చుచేసినా వారం రోజులు కూడా ఆ కూరగాయలు సరిపోవడం లేదు. దీంతో సామాన్యులు కూరగాయల ధరలు చూసి బెంబేలెత్తిపోతున్నారు. టమాట సెంచరీ కొట్టగా..కిలో మిర్చి ధర 200లకు చేరువలో ఉంది. నిరుపేద కుటుంబాలు మాత్రమే కాదు, చిరుద్యోగులు, ప్రైవేటు కొలువులు చేసే మధ్యతరగతి వాళ్లకూ ధరలు భారంగా మారాయి. ముఖ్యంగా టమాటా, పచ్చిమిర్చి, కాప్సికం, క్యారెట్ సహా ఇతర కూరగాయల రేట్లు భారీగా పెరిగాయి. అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు, వాతావరణం అనుకూలించని కారణంగా స్థానికంగా కూరగాయల ఉత్పత్తి పడిపోయింది.



### నేడు ఈ జిల్లాలకు
## ఈ వర్ష సూచన..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**
తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇయ్యాల నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే సూచనలున్నాయని వివరించింది. మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్లతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయని టీఎస్ డీపీఎస్ వివరించింది.

### కాంగ్రెస్‌ను కలవరపెడుతున్న
## ఎంపీ ఉత్తమ్ కామెంట్స్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**
కాంగ్రెస్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కామెంట్స్ కలవరపెడుతున్నాయి. స్ట్రాటాజీ సమావేశంలోనే అధిష్టానం వద్ద తేల్చుకుంటానంటున్నారు ఉత్తమ్ కుమార్‌రెడ్డి. ఉత్తమ్ బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటూ.. కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఉత్తమ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక దీనిపై ఉత్తమ్, జగ్గారెడ్డి రాహుల్‌కు ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో వార్‌రూమ్‌లో సోషల్ మీడియాలో పోస్టులపై కాంగ్రెస్‌కు సంబంధించిన వారే చేశారని ఉత్తమ్ ఫిర్యాదు చేశారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# 5 వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ


**ఇయ్యాల్టి న్యూస్, మధ్య ప్రదేశ్, జూన్ 27:** ప్రధాని నరేంద్ర మోదీ ఇయ్యాల అయిదు వందేభారత్ రైళ్ల ను ప్రారంభించారు. భోపాల్‌లోని రాణి కమలాపతి రైల్వే స్టేషన్ నుంచి ఆయన రెండు రైళ్లకు పచ్చ జెండా ఊపారు. భోపాల్ నుంచి ఇండోర్, భోపాల్ నుంచి జబల్‌పుర్ వెళ్లే రెండు వందేభారత్ రైళ్లకు ప్రధాని మోదీ స్టేషన్‌లో పచ్చ జెండా ఊపారు. మడ్‌గావ్ నుంచి ముంబై, ధార్వాడ నుంచి బెంగుళూరు, హతియా నుంచి పాట్నా వెళ్లే ఇక మిగితా మూడు వందేభారత్ రైళ్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా మధ్యప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, గోవా, బీహార్, జార?ండ్ రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ప్రధాని తెలిపారు.





## లిథియం అయాన్ బ్యాటరీస్ ఆద్యక్షుడు
# గుడ్ ఎనఫ్ కన్నుమూత

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణలో కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీ కి ఆద్యుడు, నోబెల్ పురస్కార గ్రహీత జాన్ బీ గుడ్ ఎనఫ్ (100) కన్నుమూశారు. టెక్సాస్ లోని ఆస్టిన్ లో ఆదివారం మరణించినట్టు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. స్మార్ట్ ఫోన్, ల్యాప్ టాప్స్, టాబ్స్ సహా ఎలక్ట్రిక్ వాహనాలకు లిథియం అయాన్ బ్యాటరీ చాలా అవసరం అన్న విషయం తెలిసిందే. 1980లో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో పనిచేసే సమయంలో గుడ్ ఎనఫ్ .. లిథియం కోబాల్ట్ ఆక్సైడ్ క్యాథోడ్ బ్యాటరీని అభివృద్ధి చేశారు. బ్రిటిష్ కెమిస్ట్ డాక్టర్ విట్టింగ్ హమ్ అభివృద్ధి చేసిన డిజైన్ ను గుడ్ ఎనఫ్ మరింత మెరుగుపరిచారు. అధిక ఇంధన నిల్వ సామర్థ్యం, భద్రతను మెరుగుపరిచారు. లిథియం అయాన్ బ్యాటరీ ఆవిష్కరణలో ముఖ్యపాత్ర పోషించినప్పటికీ తర్వాతి కాలంలో ఆయన రాయల్టీని పొందలేదు. బ్రిటిష్ ఆటోమిక్ ఎనర్జీ



రీసెర్చ్ అసోసియేషన్ తో బ్యాటరీ పరిశోధనపై హక్కులకు సంబంధించి సంతకం పెట్టేశారు. ఇక 2019లో 97 ఏళ్ల వయసులో డాక్టర్ గుడ్ ఎనఫ్ నోబెల్ పురస్కారం అందుకున్నారు.

# దేశానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరం..
## ప్రధాని మోదీ సంచలన కామెంట్స్..

**ఇయ్యాల్టి న్యూస్, మధ్య ప్రదేశ్, జూన్ 27:** ఉమ్మడి పౌరస్మృతి, యూనిఫాం సివిల్ కోడ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ సంచలన కామెంట్స్ చేశారు. మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.. దేశానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఉందని ఉద్ఘాటించారు. కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేవానికి యూనిఫాం సివిల్ కోడ్, ఉమ్మడి పౌరస్మృతి అవసర ఉందన్నారు. ఈ




విషయంలో ముస్లింలను కొన్ని రాజకీయ పార్టీలు అనవసరంగా రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు ప్రధాని మోదీ.'మేరా బూత్-సబ్ సే మజ్‌బూత్' పేరుతో నిర్వహించిన భోపాల్ బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు ప్రధాని మోదీ. బీజేపీకి కార్యకర్తలే ముఖ్యమన్నారు. బూత్ లెవెల్ కార్యకర్తలతో సమావేశం కావడం ఆనందంగా ఉందన్నారు మోదీ. బీజేపీ కార్యకర్తలకు పార్టీ కంటే దేశం ముఖ్యమన్నారాయన.

## మణిపూర్ అల్లర్ల వెనుక
# చైనా హస్తం..?

### మయన్మార్ నుంచి అక్రమంగా ఆయుధాల సరఫరా..
### జవాన్ సహా నలుగురు అరెస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** మన దేశాన్ని అస్థిర పరచాలని రోజు రోజుకీ నిప్పుల కుంపటిగా మార్చాలని చైనా ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది. మన దేశ సరిహద్దుల్లో డ్రాగన్ కంట్రీ చేస్తోన్న ఆగడాలకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. ఇంకా చెప్పాలంటే భారత దేశం వైపు ప్రపంచం దేశాలు చూస్తోండడం చైనాకు కంటగింపుగా మారింది. దీంతో తనదైన కుట్రలు కుతంత్రాలతో నిత్యం భారత దేశాన్ని ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నాలు చేస్తూనే ఉంది. తాజాగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో జరుగుతున్న హింస వెనుక విదేశీ శక్తులున్నాయనే అనుమానాలకు అధికారులకు అధరాలు దొరికినట్లు తెలుస్తోంది.మణిపూర్ రాష్ట్రంలో గత 56 రోజులుగా కొనసాగుతున్న హింస ప్రతి ఒక్కరిలోనూ అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ముఖ్యంగా తిరుగుబాటు గ్రూపులకు ఎలా ఆయుధాలున్నాయని. ఇక్కడ చెలరేగిన హింసను.. ప్రేరేపించడం వెనుక చైనా ప్రమేయం ఉందని ఇప్పటికే అనుమానం వ్యక్తమవుతూనే ఉంది. ఈ నేపథ్యంలో అనుమానాలన్నీ నిజమేనని..చైనా ఆయుధాలను స్మగ్లింగ్ చేసి మయన్మార్ మీదుగా మణిపూర్‌కు పంపినట్లు తెలుస్తోంది.






# ఎమ్మెల్సీ కవితపై ప్రధాని మోదీ హాట్ కామెంట్స్...

**ఇయ్యాల్టి న్యూస్, మధ్య ప్రదేశ్, జూన్ 27:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. ఇయ్యాల మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో ప్రధాని నరేంద్ర మోదీ అత్యాధునిక సదుపాయాలు కలిగిన 5 సెమీ హై స్పీడ్ వందే భారత్ రైళ్లను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురికి లాభం చేయాలనుకుంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని.. మీకు, మీ పిల్లలకు, మీ కుటుంబ సభ్యులకు మంచి జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని అన్నారు. దేశంలో రెండు రకాల చట్టాలు ఉండకూడదని.. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఉందన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్



పై కొందరు ముస్లింలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. బిజెపి కార్యకర్తలకు పార్టీ కంటే దేశం ముఖ్యమని అన్నారు మధ్యప్రదేశ్ లో వందే భారత్ ఎక్స్ప్రెస్‌ని ప్రారంభించిన సందర్భంగా ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అయితే గత కొంతకాలంగా బిఆర్ఎస్ – బిజెపి ఒక్కటేనంటూ ప్రచారం జరుగుతున్న వేళ ప్రధాని మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా దుమారం రేపాయి. మరి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి. ఇక సీఎం కేసీఆర్ ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే.



## 'రష్యాను ఎవరూ బ్లాక్‌మెయిల్ చేయలేరు'..
# పుతిన్ స్ట్రాంగ్ వార్నింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** అంతర్యుద్ధం ముంచుకొస్తున్న తరుణంలో దేశ ప్రజలు ఐఖ్యత ప్రదర్శించారని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఈ మేరకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రష్యాను బ్లాక్?మెయిల్? చేయాలని, అలజడి సృష్టించాలని ప్రయత్నించినా.. అవేవీ ఫలించవని హెచ్చరించారు. మరోవైపు.. రష్యాపై తాము చేసిన తిరుగు బాటు పుతిన్ సర్కారును పడదోయడానికి కాదని ప్రిగోజిన్ ఓ ఆడియో సందేశం విడుదల చేశారు.

# 18 దేశాలను చుట్టిరానున్న వరల్డ్ కప్ 2023 ట్రోఫీ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** ఈ ఏడాది భారత్ వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్ 2023కు బీసీసీఐ ఘనమైన ఏర్పాట్లు చేస్తోంది. ప్రపంచ దేశాలన్నీ తమ వైపే చూసేలా కన్నుల పండుగగా ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించాలని చూస్తోంది. అందుకే ఎవరూ ఊహించని విధంగా వరల్డ్ కప్ ట్రోఫీని అంతరిక్షంలో లాంఛ్ చేసింది. భూమికి 1,20,000 అడుగుల ఎత్తులో ఉన్న స్ట్రాటోస్పియర్‌లోకి ట్రోఫీని



పంపింది. అనంతరం ట్రోఫీని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో సేఫ్‌గా ల్యాండ్ చేశారు.వరల్డ్ కప్ 2023 టోర్నీ ప్రారంభమవ్వడానికి సరిగ్గా 100 రోజుల సమయముంది. ఈ వంద రోజుల్లో వరల్డ్ కప్ ట్రోఫీ 18 ప్రపంచ దేశాలను చుట్టిరానుంది.

జూన్ 27 నుండి భారత్‌లో ప్రారంభమయ్యే ట్రోఫీ టూర్.. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, పాపువా న్యూ గినియా, యుఎస్ఎ, వెస్టిండీస్, పాకిస్తాన్, ఫ్రాన్స్, ఇటలీ సహా 18 దేశాలకు వెళ్లనుంది. తిరిగి సెప్టెంబర్ 4న భారత్ చేరుకోనుంది. బీసీసీఐ- ఐసీసీ సంయుక్తంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దాదాపు 10 లక్షల మందికి ఈ ట్రోఫీని నేరుగా చూసే అవకాశం కలగనుంది.

## దోస్తులు అనుకుంటే.. లవర్‌తో ఉండగా
# రహస్యంగా వీడియోలు తీసి..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** ఇంటర్ చదువుతున్న బాలుడు.. పదో తరగతి చదువుతున్న బాలిక.. ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు.. ఇదంతా బాగానే ఉంది.. కానీ.. వారిద్దరూ రహస్యంగా ఉన్న ఫొటోలు, వీడియోలను బాలుడి స్నేహితులు రహస్యంగా ఫోన్లో రికార్డు చేశారు. ఆ తర్వాత వారు దుర్మార్గంగా మారారు.. వాటిని బాలికకు చూపించి బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డారు.. ఆ తర్వాత తల్లిదండ్రులకు చెబుతామంటూ ఆమెను లొంగదీసుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. ఫొటోలు, వీడియోలను బాలుడి ఇద్దరు స్నేహితులు రహస్యంగా రికార్డు చేశారు. అనంతరం బాలికను బ్లాక్‌మెయిల్ చేశారు. తల్లిదండ్రులకు చెబుతామంటూ బెదిరించి బాలికను లొంగదీసుకుని ఆమెపై అత్యాచారినికి పాల్పడ్డారు. ఇలా పలుమార్లు దారుణానికి ఒడిగట్టారు. అయితే.. ఇది తెలిసి వారిద్దరి స్నేహితులైన మరో ముగ్గురు.. కూడా బాలికను లొంగదీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఈ విషయం షీటీమ్ దృష్టికి వెళ్లింది. అయితే, అనంతరం



ప్రియుడితో బాలిక సన్నిహితంగా సమయంలో రహస్యంగా ఫొటోలు, వీడియోలు తీసిన బాలుడి స్నేహితులు.. వాటిని చూపి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన దారుణ ఘటన కరీంనగర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగు చూసింది.

కరీంనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ పట్టణానికి చెందిన ఓ బాలిక 10వ తరగతి చదువుతోంది. అదే కాలనీకి చెందిన ఓ బాలుడు ఇంటర్ చదువుతున్నాడు.. వారిద్దరూ ప్రేమించుకునేవారు. ఈ క్రమంలోనే.. కొన్ని నెలల కింద వారిద్దరూ సన్నిహితంగా ఉన్న పోలీసులు నిందితులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి వదిలిపెట్టారు. ఆ తర్వాత ఈ విషయాన్ని రహస్యంగా ఉంచారు. అయితే, సోమవారం బాలిక తల్లిదండ్రులతో కలిసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు బాలిక ప్రేమికుడితోపాటు ఆరుగురిపై పోక్సో, అత్యాచారం, బెదిరింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదైన ఆరుగురిలో అయిదుగురు ఇంటర్ చదువుతుండగా.. మరో వ్యక్తి మేజర్ అని పాలిటెక్నిక్ చదువుతున్నాడని పోలీసులు తెలిపారు.

## ఇకపై న్యూయార్క్‌లో దీపావళి నాడు
# స్కూళ్లకు హాలిడే.. ప్రకటించిన మేయర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భారతీయులు దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటారు. విదేశాల్లో ఉన్న తెలుగువాళ్లు సైతం ఈ పండుగను ఏటా ఎంతో సందడిగా జరుపుకుంటుంటారు. కాగా, హిందువులు ఎంతో ఘనంగా జరుపుకునే దీపావళి పండుగకు న్యూయార్క్ ప్రాధాన్యత కల్పించింది. దీపావళి పర్వదినాన న్యూయార్క్‌లో పాఠశాలలకు సెలవుదినంగా ప్రకటించింది. ఈ మేరకు నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఇయ్యాల ప్రకటన విడుదల చేశారు. దీపావళి రోజున స్కూళ్లకు సెలవు ప్రకటించే చట్టంలో భాగమైనందుకు గర్విస్తున్నట్లు చెప్పారు. 'దీపావళి పర్వదినాన స్కూళ్లకు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సాగిన పోరాటం అసెంబ్లీ మెంబర్ జెనిఫర్ రాజ్‌కుమార్, సంఘం నాయకులకు అండగా నిలిచినందుకు గర్వపడుతున్నాను. ఈ ప్రకటనతో దీపావళి ముందుగానే వచ్చినట్లయ్యింది' అని మేయర్ ఎరిక్ అన్నారు. నగరంలోని స్కూళ్లకు దీపావళి రోజున సెలవు ఇవ్వాల్సిందేనంటూ న్యూయార్క్




అసెంబ్లీ సభ్యురాలు జెనిఫెర్ రాజ్‌కుమార్ చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. రెండు దశాబ్దాల తన పోరాటం తర్వాత ఈ విషయంలో విజయం సాధించినందుకు ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# డబ్బుల్లేక డాక్టర్ చదువు మానేసింది..?

### ఆపై మసాజ్ ముసుగులో వ్యభిచారం.. చివరకు పోలీసులకు చిక్కింది..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 27:** బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 10లోని ఓ స్పా సెంటర్‌పై పోలీసులు రైడ్ చేశారు. స్పా పేరిట వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. నిర్వహకురాలు శృతితో పాటు 10 మంది యువతులను 18 మంది విటులను అరెస్టు చేశారు. స్పా వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారు బంజారాహిల్స్ పోలీసులు. ఏపీకి చెందిన ఒక అమ్మాయి ఉద్యోగాల పేరుతో యువతులకు ఆశచూపి.. స్పాలో మసాజ్ పేరిట వ్యభి చారం చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. పూణె, ముంబాయి, హైదరాబాద్ కు చెందిన యువతులకు గాలెం వేసినట్లు పోలీసులు తెలిపారు. స్పా నిర్వహకురాలు గతంలో మెడిసిన్ చదివేందుకు ఉక్రెయిన్ వెళ్లింది. ఫీజు కట్టలేక తిరిగి హైదరాబాద్‌కు వచ్చింది. ఆతర్వాత అమీర్‌పేటలో ఎయిర్ హెూస్ట్‌గా శిక్షణ తీసుకుంది. కోవిడ్ కారణంగా ఉద్యోగం రాకపోవడంతో స్టార్ హెూటల్లో పని చేసింది. పెద్ద మొత్తంతో డబ్బులు సంపాదించాలనే ఆశతో మోహన్ అనే వ్యక్తి సాయంతో స్పా సెంటర్ పెట్టి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు పోలీసులు. కాగా రెండేళ్ల క్రితం ఎంబీబీఎస్ వెళ్లింది సదరు అమ్మాయి. అయితే కోర్సుకు డబ్బుల్లేక వెనక్కి వచ్చేసింది. ఈక్రమంలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు హైదరాబాద్ కు వచ్చి స్పా బిజినెస్ ప్రారంభించింది. అయితే ఇదే ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తూ పోలీసుకు పట్టుబడింది.కాగా... సదరు అమ్మాయి



పోలీసులకు పట్టుబడడం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలో ఇలాగే వ్యభిచార కూపం నిర్వహిస్తూ పంజాగుట్ట పోలీసులకు దొరికింది. జైలుకు కూడా పంపించారు.అయినా ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. తిరిగి మళ్లీ అదే వ్యాపారం చేసింది. ఈసారి కూడా పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది.


# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




## టూర్‌కి వెళ్లారు.. మొక్కలు నాటారు..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** 'ఆర్‌ఆర్‌ఆర్' ఆస్కార్ వేదికకు చేరుకోవడం, అక్కడ ప్రమోషన్స్, అవార్డు అందుకోవడం ఇలా దాదాపు రెండు మూడు నెలలు తన టీమ్‌తో క్షణం తీరిక లేకుండా గడిపారు రాజమౌళి. కొద్ది రోజులు తదుపరి చిత్రం ఎస్‌ఎస్‌ఎంబీ స్క్రిప్ట్ పనులో బిజీ అయ్యారు. ఇప్పుడు కాస్త విరామం తీసుకుని సేద తీరుతున్నారు. హాట్ హాట్ సమ్మర్‌ను కూల్‌గా తమిళనాడులో ఎంజాయ్ చేస్తున్నారు. ఆయన ఫ్యామిలీతో కలిసి తమిళనాడులోని తూత్తుకుడి హాలీడేస్‌కు వెళ్లారు.రాజమౌళి ఆయన భార్య రమాతోపాటు కుమారుడు కార్తికేయ ఫ్యామిలీ కూడా అక్కడికి వెళ్లి గడిపారు. ప్రస్తుతం దీనికకి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తూత్తుకుడిలోని ఓ రిసార్ట్‌లో రాజమౌళి కుటుంబ సభ్యులు మొక్కలు నాటారు. ఆ వీడియోను రిసార్ట్ నిర్వాహకులు ఇన్‌స్టాలో పోస్ట్ చేయడంతో అవి సందడి చేస్తున్నాయి. ఈ ఫొటోలను పోస్ట్ చేసిన కార్తికేయ 'త్వరలోనే మరోసారి కచ్చితంగా ఇక్కడకు వస్తాను' అని ఇన్‌స్టా స్టాటస్‌లో రాశారు.

### అభిమాని చేసిన పనికి ఎమోషనల్ అయిన
## తమన్నా.. ఇంతకు అతను ఏం చేశాడంటే...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** సినిమా తారలకు అభిమానులుండటం కామన్.. కొంతమందికి డై హార్ట్ ఫ్యాన్స్ కూడా ఉంటారు. ఇంకొంతమందికి ఏకంగా భక్తులు కూడా ఉంటారు. ఇక అభిమానుల కోసం ఏదైనా చేస్తూ ఉంటారు హీరోలు. ఇక హీరోయిన్స్‌కు కూడా ఎంతో



మంది అభిమానులు ఉంటారు. అలా లక్షల మంది అభిమానులను సొంతం చేసుకుంటున్న భామల్లో తమన్నా ఒకరు. హ్యాపీడేస్ సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ చిన్నది. ఆతర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది. తెలుగులో తక్కువ సమయంలోనే పాపులర్ అయిన భామల్లో ఈ అమ్మడు ముందు వరసలో ఉంటుంది. ఇక ఈ అమ్మడు తెలుగుతో పాటు తమిళ్ భాషల్లోనూ సినిమాలు చేస్తుంది ఈ భామ. ఇక ఈ చిన్నది ఇప్పుడు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ భామ. తాజాగా ఈ అమ్మడు జీ కర్దా తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తాజాగా ఓ అభిమాని చేసిన పనికి తమన్నా ఎమోషనల్ అయ్యింది. ఇంతకు ఆ అభిమాని ఏం చేశాడంటే.. తాజాగా ముంబై విమానాశ్రయంలో తమన్నా ఓ అభిమానిని కలిసింది. తమన్నాను కలిసిన ఆ వ్యక్తి వెంటనే ఆమె కాళ్ళ పట్టుకున్నాడు. ఓ బొకే ఇచ్చి తన చేతి పై ఉన్న తమన్నా పచ్చబొట్టును చూపించాడు. దాంతో తమన్నా ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యింది. వెంటనే అతడిని కౌగిలించుకొని ఐ లవ్ యు చెప్పింది. ఈ వీడియో పై తమన్నా అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఎమోషనల్ వీడియో పై మీరూ ఓ లుక్కేయండి.

### చూసి ముర్వాలె.....



## ఏజ్ పెరిగినా.... వన్నె తగ్గని అందం శ్రీయదే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** ఐఅందాల ముద్దుగుమ్మ శ్రీయ శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దాదాపు అగ్ర హీరోల అందరి సరసన నటించింది ఈ అమ్మడు. ఇరవై సంవత్సరాలుగా సినీ రంగంలో తనదైన అందం నటనతో ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. అమ్మగా ప్రమోట్ అయ్యిన తరువాత నటి శ్రీయ సోషల్ మీడియాలో ఫోటోషూట్ తో కూడా తన స్పీడ్ ఏ మాత్రం తగ్గించడం లేదు. అమ్మగా ప్రమోట్ అయ్యిన తరువాత నటి శ్రీయ సోషల్ మీడియాలో ఫోటోషూట్ తో కూడా తన స్పీడ్ ఏ మాత్రం తగ్గించడం లేదు..




## మాస్ లుక్‌తో మామా అల్లుళ్లు... పవన్ బ్రో మూవీ పోస్టర్ అదిరింది...!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:**
మేనల్లుడు సాయిధరమ్‌తో కలిసి పవన్ 'బ్రో' మూవీ చేస్తున్నాడు. తమిళంలో సూపర్ హిట్టయిన 'వినోదయ సిత్తం'కు రీమేక్‌గా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఒరిజినల్ వెర్షన్‌ను తెరకెక్కించిన సముద్రఖని రీమేక్ వెర్షన్‌ను కూడా తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం ప్యాచ్ వర్క్‌ను కంప్లీట్ చేసుకుంటుంది. నిన్న, మొన్నటి వరకు పెద్దగా అంచనాల్లేని ఈ సినిమాపై ఇటీవలే విడుదలైన మోషన్ పోస్టర్ ఎక్కడలేని హైప్ తీసుకొచ్చింది. స్టైలిష్ లుక్‌లో పవన్ చూసి అభిమానులు మురిసిపోయారు. 'బ్రో' మూవీ టీజర్ అప్‌డేట్‌ను త్వరలోనే ప్రకటించబోతున్నట్లు మేకర్స్ తాజాగా ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పవన్, సాయిధరమ్ లుంగీలు కట్టుకుని, మెడల ఎర్ర కండువా వేసుకుని కూలీ గెటప్‌లో అదిరిపోయారు. వింటేజ్ లుక్‌లో పవన్ స్వాగ్‌కు నిర్వచనంలా ఉన్నాడు.ఒక యాక్సిడెంట్‌లో చనిపోయిన ఓ వ్యక్తి.. తాను చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని, దానికి మూడు నెలలు సమయం కావాలని తననీ పైకి తీసుకెళ్లడానికి వచ్చిన దేవుడిని ఓ వరం అడుగుతాడు. దానికి దేవుడు ఒప్పుకోవడమే కాకుండా ఆ మూడు నెలలు ఇక్కడే ఉండి ఆ వ్యక్తితో ప్రయాణిస్తాడు. ఆ తర్వాత ఏం జరిగింది? చనిపోయిన వ్యక్తి తాను అనుకున్న పనులను పూర్తి చేశాడా? అనే కథాంశంతో సాగుతుంది. తెలుగు నెటివిటీకి తగ్గట్లు త్రివిక్రమ్ పలు మార్పులు చేర్పులు చేశాడట. పీపుల్ మీడియా సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు.

## ఆహా ఏమా అందం.. మరి పోరగాళ్లను ఆగగలరా..

### 'కియారా అద్వానీ' వండర్స్.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:**
సౌత్‌లో, నార్త్‌లో వరస సినిమాలతో , ఫుల్ ఫాలోయింగ్ తో మంచి దూకుడు మీద ఉన్న కియారా అద్వానీ.. భారత్ అనే నేను మూవీ తో వెండితెరకు పరిచయమైనా విషయం తెలిసిందే.. మరోపక్క సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ.. కొత్త కొత్త ఫొటోస్ తో హల్ చల్ చేస్తోంది.మోడరన్ డ్రెస్సుల్లో అందాల్ని ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తోంది.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోస్ చూసి అభిమానులు ఫుల్ ఖుషి అవుతున్నారు.





## పవన్ కల్యాణ్‌కు అనారోగ్యం.. ఆందోళనలో అభిమానులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. వారాహి విజయ యాత్రలో భాగంగా అవిశ్రాంతంగా అవిశ్రాంతంగా పర్యటనలు చేస్తుం డడం, దీనికి తోడు ఉపవాస దీక్ష పాటిస్తుండడంతో పవన్ ఇబ్బంది పడుతున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన పశ్చిమ గోదావరి జిల్లా పెద అమిరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ కారణంగా ఇయ్యాల 27 ఉదయం 11 గంటలకు భీమవరం నియోజకవర్గ నేతలో నిర్వహించాల్సిన సమావేశాన్ని వాయిదా వేశారు.

మధ్యాహ్నం తర్వాతే ఈ భేటీ ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. మరోవైపు పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారని తెలియగానే ఆయన అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే స్వల్ప ఇబ్బంది మాత్రమే ఉన్నట్లు పార్టీ వర్గాలు స్పష్టతనివ్వడంతో కాస్త కుదుట పడ్డారు. కాగా ఇటీవల వరుసగా సినిమా షూటింగుల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్ ఆ వెంటనే వారాహి విజయ యాత్ర చేపట్టారు. ఇప్పటికే తూర్పుగోదావరి జిల్లాను చుట్టేసిన ఆయన ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు.



## పుష్ప2 కోసం రంగంలోకి అనసూయ..


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:**
యాంకరింగ్ తో పాటు సినిమాలతోనూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది అనసూయ. ఆమె అందం అభినయం, చలాకీతనం పేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంటాయి. తనదైన మాటకారీ తనంతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే అనసూయ.. సినిమాల్లోనూ తన నటనతో అబ్బురపరుస్తుంది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన రంగస్థలం ఈ అమ్మడు జాతకాన్ని మార్చేసిందనే చెప్పాలి. ఈ సినిమాలో రంగమ్మత్తగా అనసూయ చేసిన పాత్ర ప్రేక్షకులకు ఎప్పటికి గుర్తుండిపోతుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవడంతో అనసూయకు అవకాశాలు క్యూ కట్టాయి. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఇక సుకుమార్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప సినిమాలో కీలకపాత్రలో నటించిన విషయం తెలిసిందే. పుష్ప సినిమాలో దాక్షాయణి గా ఆమె నటించింది.పుష్ప సినిమాలో సునీల్ భార్యగా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించి మెప్పించింది. ఈ సినిమాలో ఆమె పాత్ర ఉండేది కొద్దిసేపే అయినా తన నటనతో ఆకట్టుకుంది అనసూయ. ఇక ఇప్పుడు పుష్ప 2 కోసం రంగంలోకి దిగుతోంది. అనసూయ పాత్ర పుష్ప 2 లో మరింత కీలకంగా ఉంటుందని తెలుస్తోంది.పుష్ప 2 కోసం దర్శకుడు సుకుమార్ కథను మరింత పవర్ఫుల్ గా మార్చారని తెలుస్తోంది. మొదటి భాగం కంటే ఎక్కువ యాక్షన్ సీన్స్, ట్విస్ట్ లతో పార్ట్ 2 అదిరిపోతుంది అంటున్నారు.

ఇక ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. ఈ మూవీలో తన పాత్ర కోసం అనసూయ మేకప్ వేసుకుంటున్న ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది.

## పింక్ డ్రెస్‌లో సారా అలీఖాన్..

### లేటెస్ట్ ఫొటోస్ అదుర్స్?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:**
ప్రస్తుతం సినిమా సక్సెస్ ఆనందంలో ఉబ్బితబ్బిబ్బైపోతోంది సారా. ఈ క్రమంలో సోషల్ మీడియాలో కొన్ని అందమైన ఫొటోలను షేర్ చేసింది. ఇందులో పింక్ కలర్ లెహెంగాలో ఎంతో అందంగా కనిపించిందీ అందాల తార.సారా అలీ ఖాన్ నటించిన తాజా చిత్రం 'జరా హత్కే జరా బచ్కే'. విక్కీ కౌశల్ హీరో. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ. 80 కోట్లకు పైగా వసూళ్లు సాధించిందీ మూవీ. కాగా వరుసగా పరాజయాలు ఎదుర్కొంటోన్న సారా అలీఖాన్‌కు ఈ మూవీ సక్సెస్ మంచి బూస్టనిచ్చింది.





# శ్యామ్ చెల్లెల భాధ్యత మాది!..

### గొప్పమనసు చాటుకున్న ఎన్టీఆర్ ఫ్యాన్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** ఎన్టీఆర్ అంటే ప్రాణమిచ్చే అభిమానులున్న సంగతి తెలిసిందే. తన నటనతో .. డాన్స్ లతో కోట్లాదిమందిని తన అభిమానులుగా మార్చుకున్నాడు తారక్. అంతే కాదు ఆయన ఏది చేసినా.. అది అభిమానుల కోసమే.. తారక్ ఫ్యాన్స్ ను అమితంగా ఇష్టపడుతాడు. ఎప్పుడు అభిమానుల బాగోగులు కోరుకుంటూ ఉంటాడు. ప్రీ రిలీజ్ ఈవెంట్స్ కు హాజరైన సమయంలో తారక్ అభిమానులను ఉద్దేశించి చెప్పే ఎమోషనల్ వర్డ్స్ ప్రతిఒక్కరిని కదిలిస్తాయి. ఇక తారక్ అభిమాని ఒకరు అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే. ఇటీవల ఎన్టీఆర్ వీరాభిమాని శ్యామ్ మరణించడం తో ఎన్టీఆర్ అభిమానుల్లో విషాదం నిండిపోయారు. ఇక శ్యామ్ మరణం పై అనుమానాలున్నాయని కుటుంబ సభ్యులు చెప్తుండటంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయాలని కోరుతున్నారు ఎన్టీఆర్ ఫ్యాన్స్.ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ఫ్యాన్స్ మరోసారి తమ మంచి మనసు చాటుకున్నారు. చనిపోయిన శ్యామ్ చెల్లెలి బాధ్యతను తీసుకున్నారు.

ఎన్టీఆర్ పేరిట ఫ్యాన్స్ నెలకొలిపిన స్వచ్ఛంద సంస్థ శ్యామ్ చెల్లెలి పెళ్లి బాధ్యత తమదే అంటూ ముందుకు వచ్చింది. శ్యామ్ చెల్లెలి పెళ్లి దగ్గరుండి జరిపిస్తామని సోషల్ మీడియా ద్వారా తెలిపారు.ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ లేఖను రిలీజ్ చేశారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్



కొందరు ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొలిపారు . ఈ సంస్థ ద్వారా ఎంతో మందికి సహాయం అందించారు. ఇప్పుడు శ్యామ్ చెల్లెలి పెళ్లి బాధ్యతను స్వీకరించారు. పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేము. కానీ, శ్యామ్ కుటుంబానికి మేము అండగా నిలుస్తాం..శ్యామ్ చెల్లెలి పెళ్లి బాధ్యత మేము తీసుకున్నాం అని తెలిపారు. ఎన్టీఆర్ ఫ్యాన్ పెద్దమనసును దర్శకుడు హరీష్ శంకర్ మెచ్చుకున్నారు.


Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838